



SRI VANI FILMS

శ్రీ వాణీ ఫిలింస్

నాదీ ఆడజన్మే

స్టూడియో:
ఏ.వి.ఎమ్

దర్శకత్వం :
A.C. త్రిలోక్‌చందర్ M.A.



—నాదీ ఆడజన్మే! ఆడదాని జీవితంలో పెళ్ళి ఒక పండుగపంటిది. కాని నాకా అదృష్టంలేదు.

యిన్నాళ్ళకి చెల్లుగా నాకూ పెళ్ళికాబోతున్నదన్నారు—ఈ ప్రపంచమే నా కళ్ళముందు గిఱ్ఱున తిరిగింది. ఆనందంతో కన్నీళ్ళు కార్చాను.

అత్తవారు ఎంతో కలిగినవారని చెప్పారు. ఈ పేదరాలికి అనుకోకుండా యింత అదృష్టం భగవంతుడు ఎందుకిచ్చాడోనని భయపడ్డాను. పూచిన కొమ్మమీదనే వాడిపోతుందనుకున్న పువ్వు మళ్ళీ వికసిస్తుందే అని సంబరపడ్డాను. కాని బ్రతుకులో మొదటి మెట్టు దగ్గరే ఎదురు దెబ్బ తగిలింది—భగవంతుడా!

—కళ్యాణి



నాదీ ఆడజన్మే

డాన్సులు	....A. K. చోప్రా
సహాయకులు	....రతన్‌కుమార్, S. సరోజ
అపరేటివ్ కెమరామెన్	....D. రాజగోపాల్
సహాయకులు	....T. ముత్తు, R. మోహన్‌దాస్
శబ్దగ్రహణం సహాయకులు	....M.శాంతారామ్, S.D. పుష్పరాజ్ M. N. రాజేశ్వరరావు
కళ సహాయకులు	....N.మోహన్‌రాజ్, P.L.షన్ముగం N.కుప్పుస్వామి S. శంకరలింగం,
కూర్పు సహాయకులు	....S. P. ముత్తురామన్, K.M. సుబ్బయ్య, N దామోదరన్
ప్రోసెసింగ్ అసోసియేట్	....T. R. రామస్వామి
సహాయకులు	....చెల్లప్ప, పంజాపకేశన్, ముస్తఫా
మేకప్	....K. N. కిని, పీతాంబరం K. నాగేశ్వరరావు T. M. రామచంద్రన్
సహాయకులు	....ముత్తప్ప, T. N. రామచంద్రన్
సెట్టింగ్స్	....ఆరుముగ ఆచారి, నాగన్న ఆచారి
దుస్తులు	....నారాయణమూర్తి, అచ్యుతరావు K.A. రెహమాన్, L.సెల్వరాజ్
స్టిల్స్	....E. V. K. నాయర్
డైలాగ్ ఇన్‌స్ట్రక్టర్	....P. V. సత్యనారాయణరావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	....M. మాధవరావు
ప్రొడక్షన్ మేనేజరులు	....N. S. మణి, N. శరవణ
సహాయ దర్శకులు	....S. P. ముత్తురామన్, N. S. రాజేంద్రన్, N. ప్రసాద్ BA.BL. M. M. వాసన్

శ్రీవాణీ ఫిలిమ్స్

నాదీ ఆడ జన్మే

N. T. రామారావు	S. V. రంగారావు
హరనాథ్	రమణారెడ్డి
అల్లు రామలింగయ్య	మాస్టర్ బాలు

గెస్ట్ ఆర్టిస్టు: K. జగ్గయ్య B.A.

సావిత్రి	జమున
ఛాయాదేవి	సురభి బాలసరస్వతి

కథ	....	శ్రీ శైలేష్ డే
మాటలు	....	D. V. నరసరాజు B. A.
పాటలు	....	దాశరధి B. A.
సంగీతం	....	R. సుదర్శనం
ఛాయాగ్రహణం	....	T. ముత్తుస్వామి
శబ్దగ్రహణం	....	J. J. మాణిక్యం
		S. P. రామనాథన్
కళ	....	A. K. శేఖర్
కూర్పు	....	R. G. గోప్
ప్రోసెసింగ్	....	శార్దూల్ సింగ్ శేఠీ

నిర్మాత:

S. V. రంగారావు B.Sc.

స్క్రీన్‌ప్లే & డైరెక్షన్:

A. C. త్రిలోక్‌చందర్ M. A.

స్టూడియో: **ఏ. వి. ఎమ్.**

పాట 1. పిఠాపురం నాగేశ్వరరావు, సుశీల

చంద్రం : బంగరు బొమ్మా......
కళ్ళల్లో గంతులువేసే బొమ్మా నీపేరెమమ్మా ?
గుండెల్లో గుసగుసలాడే కొమ్మా నీవే గుండమ్మా
రెక్కల గుఱ్ఱం ఎక్కి మనమూ చుక్కల లోకం
చూద్దాం రావమ్మా...

మాలతి : అల్లరివాడా......
కాలేజి డ్రామాలందు హీరో వేషం నీదేలే
సైకాలజీ పేపర్లో జీరో మార్కు నీకేలే
డాబులుకొట్టే వీరుడిపేరు డబ్బారేకుల సుబ్బారాయుడే...

చంద్రం : వన్నెల చిలకా వైజయంతిమాల
వలపుల మొలకా చెలి మధుబాల ॥వన్నెల॥

వచ్చిందయ్యా వాసంతి తింటోందయ్యా బాసోంది
అంతా రంగుల గారడీ......

మాలతి : జాకెట్ బుష్‌కోట్ జోకరుగారు
పాకెట్ కాళీ షోకిల్లాగారు ॥జాకెట్॥

సోడా బుడ్డి కళ్ళద్దం
దానికి వడ్డీ పిల్లి గడ్డం
అంతా సర్కస్ బఫూన్లే......

చంద్రం : టింగురంగా రాణీ సీమ దొరసాని
పైన పటారం లోన లొటారం ॥టింగురంగా॥

వెళ్ళొచ్చిందా ఇంగ్లాండు ?
అంతా బొట్లర్ ఇంగ్లీషు
యస్, నొ, ఆల్‌రైట్ మిస్సమ్మా... ॥కళ్ళల్లో॥

పాట 2. పిఠాపురం నాగేశ్వరరావు

హెూయ్........ఒహెూ......హెూయ్
నామాట నమ్మితి వేల, నామీద కోప మదేల
నన్నువీడి పోవుట మేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్...అబౌటర్న్.......
కన్నులే సైగతో నన్ను రమ్మన్నవే
అయ్యయ్యో అంతలో వద్దుపొమ్మన్నవే ॥కన్నులే॥

ఈ తైతై నాట్యాలేల, ఈ పైపై కోపాలేల
నన్నువీడి పోవుటమేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, అబవుటర్న్.......
నవ్వులే పువ్వులై నన్ను కవ్వించెనే
ముక్కుపై కోపమే నన్ను మురిపించెనే ॥నవ్వులే॥

నీ మదిలో రగిలే ప్రేమ, ఇక దాచేవెందుకె భామా
నన్నువీడి పోవుటమేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్...అబవుటర్న్.......

పాట 3. సుశీల

కన్నయ్యా, నల్లని కన్నయ్యా
నిన్ను కనలేని కనులుండునా
నిన్ను ప్రేమింతురే నిన్ను పూజింతురే
నన్ను గనినంత నిందింతురే ॥కన్నయ్యా॥

గుణమెంచ లేనింట పడవేతువా
నన్ను వెలివేయువారికే బలిచేతువా ॥గుణమెంచ॥

సిరిజూచుకొని నన్ను మరిచేవయా
మంచిగుడి చూచుకొని నీవు మురిసేవయా ॥కన్నయ్యా॥

బంగారు మననునే ఒనగినావు
అందు అందాల గుణమునే పొదిగినావు ॥బంగారు॥

మోముపై వలుపునే పులిమినావు
ఇట్లు నవ్వేల బ్రతికించ దలచినావు ॥కన్నయ్యా॥

పాట 4. ఘంటసాల, సుశీల

భాస్కర్ : చిన్నారి పొన్నారి పువ్వా
విరబూసి విరబూసి నవ్వా

కళ్యాణి : మనయింటి పొదరింటి పువ్వు
వినుజూసి ననుచూసి నవ్వు

భాస్కర్ : చిన్నారి పొన్నారి పువ్వు
విరబూసి విరబూసి నవ్వు

కళ్యాణి : మనఇంటి పొదరింటి పువ్వు
నినుజూసి ననుజూసి నవ్వు

భాస్కర్ : అ హా హా హా హా..........

కళ్యాణి : అ హా హా హా హా......
లలలాల లలలాల......

భాస్కర్ : లలలాల లలలాల.........

కళ్యాణి : హృదయాన కదలాడు బాబు
రేపు వుయ్యాల జంపాలలూగు ॥హృదయాన॥

భాస్కర్ : పసివాడు పలికేటి మాట
ముత్యాల రత్నాల మూట

ఇద్దరు : చిన్నారి పొన్నారి పువ్వు
విరబూసి విరబూసి నవ్వు
మనయింటి పొదరింటి పువ్వు
నినుజూసి ననుజూసి నవ్వు

భాస్కర్ : హా హా హా హా..........

కళ్యాణి : హా హా హా హా......
లలలాల లలలాల......

భాస్కర్ : లలలాల లలలాల........

కళ్యాణి : ఒడిలోన పవళించువేళ
నేను పాడేను ఒక జోలపాట

భాస్కర్ : కనుమూసి నిదురించు బాబూ
కలలందు దోగాడ గలడు

ఇద్దరు : చిన్నారి పొన్నారి పువ్వు
విరబూసి విరబూసి నవ్వు
మనయింటి పొదరింటి పువ్వు
నినుజూచి ననుజూచి నవ్వు

పాట 5. సుశీల

నామాట నమ్మితి వేల, నామీద కోప మదేల
నన్నువీడి పోవుట మేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, అబవుటర్న్......
చక్కని చుక్కకూ ఒక్కడే చంద్రుడూ
మదిలోని దేవుడు మారనే మారడు ॥చక్కని॥

నా ప్రేమకు సాక్ష్యాలేల, నీ మనసునె అడుగవదేల
నన్నువీడి పోవుట మేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, అబవుటర్న్......
చంద్రుడా తారపై అలుక నీకేలరా
తోడువై నీడవై వలపు లందించరా ॥చంద్రుడా॥

ఈ దాగుడు మూతలు వలదోయ్, నీ నాటకమంతా తెలుసోయ్
నన్నువీడి పోవుట మేలా, ఏనాటికీ నిన్ను విడజాల ॥నామాట॥

లెఫ్ట్ రైట్ లెఫ్ట్ రైట్, అబవుటర్న్......

వరవళని ప్రెస్, మద్రాసు-26.





